
ప్రమాణస్వీకార
మహోత్సవ
శుభాకాంక్షలు
శ్రీవారి ప్రథమ సేవకుడా...
వెంకన్న బాట వీడని యాత్రికుడా...
గోవింద బృందావనిలో
ఉదయించిన దార్శనికుడా...
అంతులేని ఆత్మీయత
సొంతమైన నాయకుడా...
నేడు ప్రమాణస్వీకారం చేస్తున్న
మా అందరి శ్రేయోభిలాషి
శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి గారు
నేడు టిటిడి బోర్డు ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం
చేస్తున్న శుభసందర్భంగా వారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే, తిరుపతి నియోజకవర్గం, టిటిడి బోర్డు ఛైర్మన్, తిరుపతి
ఎం.జనార్ధన్ రెడ్డి, M.Tech
క్లాస్ - I కాంట్రాక్టర్,
తిరుపతి
వి. వెంకటముని రెడ్డి
వి.జి.ఆర్. కాంప్లెక్స్,
మాజీ కౌన్సిలర్,
క్లాస్ -I కాంట్రాక్టర్, తిరుపతి
బి.ఈశ్వర్
క్లాస్ -I కాంట్రాక్టర్
తిరుపతి
వి.రమేష్ రెడ్డి
క్లాస్ - I
కాంట్రాక్టర్, తిరుపతి
బస్వా బాలసుబ్రహ్మణ్యం
B.Tech
క్లాస్ - I కాంట్రాక్టర్, తిరుపతి
బి. బయ్యారెడ్డి
రియల్ ఎస్టేట్
క్లాస్ - I కాంట్రాక్టర్, తిరుపతి
కె.శీలాచంద్రారెడ్డి
క్లాస్ - I కాంట్రాక్టర్,
తిరుపతి
వై.రమేష్ నాయుడు
క్లాస్ - I కాంట్రాక్టర్,
తిరుపతి



● ఆకట్టుకుంటున్న చిత్రాలు

తిరుపతి నగరంలో సుందరీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. అందులో భాగంగా టౌన్ క్లబ్ వద్ద శేషాచల కొండల చిత్రాలను అందంగా తీర్చిదిద్దారు. వీటిని పాదచారులు, భక్తులు చూస్తూ తన్మయత్వం చెందుతున్నారు. కొందరు వాటి వద్ద నిలుచుని ఫొటోలు తీసుకుంటున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

అమ్మవారి సేవలో రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని బుధవారం రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రం వద్దకు చేరుకుని అన్నదానంపై ఆరా తీశారు. భోజనాన్ని స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్లు శేషగిరి, మధు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా ప్రముఖ తమిళ సినీ నటుడు అరుణ్ విజయ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు.




భక్తులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి చెల్లుబోయిన, అమ్మవారిని దర్శించుకున్న తమిళ సినీ నటుడు అరుణ్ విజయ్

వెటర్నరీ వర్సిటీలో ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్



మొక్కలు నాటుతున్న సైనికులు, అధ్యాపకులు, విద్యార్థులు

తిరుపతి సిటీ: ఎస్వీ వెటర్నరీ వర్సిటీ పశువైద్య కళాశాల ఆవరణలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, వర్సిటీ అధ్యాపకులు, సైనికులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సైనికులు హెచ్‌ఎస్ గుప్తా, రమేష్, ఎస్ పాల్, బీఎస్ రెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ జయరామయ్య, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు వీణ, నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు గద్దర్‌కు ఘన నివాళి

తిరుపతి కల్చరల్: ప్రజా కళాకారుడిగా గద్దర్ గుర్తింపు పొందారని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యుడు సాకం నాగరాజు తెలిపారు. తిరుపతి బైరాగి పట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో బుధవారం ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య అధ్యక్షతన గద్దర్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాకం నాగరాజు మాట్లాడుతూ గద్దర్ తన పాటల ద్వారా ప్రజలను విప్లవోద్యమం వైపు నడిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ గద్దర్ పాటలు విని ఎంతోమంది విప్లవోద్యమంలోకి వెళ్లారని వివరించారు. చిన్నం పెంచలయ్య, మారెళ్ల శ్రీనివాసులు, గుర్రప్ప, సుబ్రమణ్యం, జింకా నాగరాజు, బి నాగభూషణం, దప్పు సూరి పాడిన గద్దర్ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నేత క్రాంతి చైతన్య, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, దళిత హక్కుల పోరాట సమితి నేత చిన్నం కాళయ్య, సీపీఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, ఆఫీసర్స్ క్లబ్ చైర్మన్ తమటం రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని బుధవారం రాష్ట్ర మంత్రి వేణుగోపాలకృష్ణ, ప్రభుత్వ విప్ సుంకరాజు, రాజస్థాన్ మంత్రి గులాబీ దాస్ కళ్ల, ఎమ్మెల్యే కిషోర్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

తిరుపతి లీగల్: హత్య కేసులో నాగలాపురం మండలం నందనం గ్రామానికి చెందిన సూరి అనే వ్యక్తికి జీవిత ఖైదు, రూ.2 వేలు జరిమానా విధిస్తూ శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఇన్‌చార్జ్, తిరుపతి 5వ అదనపు జిల్లా జడ్జి జి.అన్వర్ బాషా బుధవారం తీర్పు చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, ఏపీపీ వెంకటనారాయణ, ఏపీపీ శేఖర్ కథనం మేరకు.. ఊత్తుకోట–పుత్తూరు రోడ్డులోని ఒక వైన్ షాపు వద్ద 2017మే 1వ తేదీ రాత్రి 8 గంటల ప్రాంతంలో సూరి మరో గజేంద్రతో గొడవకు దిగాడు. గజేంద్ర దుర్భాషలాడడంతో ఆగ్రహం చెందాడు. అదే రోజు రాత్రి 11.45 గంటల ప్రాంతంలో గజేంద్ర వైన్ షాపు సమీపంలోని ఓ చెట్టు వద్ద నిద్రిస్తుండగా సూరి కత్తితో అతని గొంతు కోసి హత్య చేశాడు. గజేంద్ర కుమారుడు గిరిప్రసాద్ నాగలాపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి సత్యవేడు సీఐ నరసింహులు కేసు దర్యాప్తు చేసి నిందితుడు సూరిని అరెస్ట్ చేసి తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారణ దశలో శ్రీకాళహస్తిలో అదనపు జిల్లా జడ్జి కోర్టు ప్రారంభించడంతో కేసు అక్కడికి బదిలీ అయింది. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

కౌన్సిల్ ఆమోదంపై సర్వత్రా హర్షం

- స్వాగతిస్తున్న ఎస్వీయూ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక
- అభ్యంతరం లేదన్న వామపక్షాలు

తిరుపతి సిటీ: ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల విస్తరణపై చెలరేగిన వివాదానికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి చొరవతో ఫుల్‌స్టాప్ పడింది. యూనివర్సిటీ ప్రతిష్ట, విద్యార్థులు, ఉద్యోగులకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల విస్తరణ ప్రక్రియను చేపట్టేందుకు నగరపాలక సంస్థ బుధవారం ఆమోదం తెలపడం హర్షనీయమని ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక నాయకులు రెడ్డి భాస్కర్‌రెడ్డి, మురళీ రెడ్డి, శ్రీనివాసరాజు, కిషోర్, శివానందరెడ్డి తెలిపారు. మొదటి గేట్ విస్తరణలో స్వల్ప మార్పులు చేసి గ్యాస్ గోడౌన్ మీదుగా 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి నగరపాలక సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు.



తొలి నుంచి మా ప్రతిపాదన అదే



ఎస్వీయూ మొదటి గేట్ విస్తరణ కంటే గ్యాస్ గోడౌన్ నుంచి ఎస్వీ ఆర్ట్స్, జూనియర్ కళాశాల, విద్యాపీఠం ప్రహరీగోడ సమీపంగా రోడ్డు విస్తరణ జరిగితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. మొదటి నుంచే ఈ విషయాన్ని సీపీఎం తెరపైకి తెచ్చింది. కౌన్సిల్ ఆమోదం పొందడం స్వాగతిస్తున్నాం. రుయా, బర్డ్, స్విమ్స్ ఆసుపత్రులకు వెళ్లేందుకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరం.

– వందవాసి నాగరాజు, సీపీఎం, జిల్లా కార్యదర్శి, తిరుపతి

కౌన్సిల్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



ఎస్వీయూ మొదటి గేట్ విస్తరణను విరమించుకుని సమీపంలోని గ్యాస్ గోడౌన్ మీదుగా జూపార్క్ రోడ్డుకు కనెక్టివిటీ రోడ్డును నిర్మించడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ విషయాన్ని గతంలో డిప్యూటీ మేయర్‌కు సూచించాం. ఈ రోడ్డుకు నగర పాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం పొందడం శుభ పరిణామం. దీంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గుతుంది.

–పి మురళి, సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, తిరుపతి

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 14 కంపార్ట్‌మెంట్లు నిండాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 73,879 మంది స్వామి వారిని దర్శించుకోగా, 26,144 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.05 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లున్న భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టికెట్లు లేని వారికి 18 గంటల్లో దర్శనమవుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఆదివాసీలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

చంద్రగిరి: ఆదివాసీలు అన్ని రంగాల్లో నూ రాణించాలని ఆదివాసీల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పరమాల గోపి పిలుపునిచ్చారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద బుధవారం ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేడ్కర్, కొమరం భీమ్, వెన్నెలకంటి రాఘవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో గిరిజనులను చిన్నచూపు చూడకుండా ఆదరించాలని కోరారు. దోర్నకంబాల సర్పంచ్ గౌతమి, పరమేశం, నకులయ్య, రవి, వెంకటేష్, దొరస్వా మి, చంద్రబాబు, సుబ్రమణ్యం, ఎల్లయ్య, నరేష్‌కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా ఆర్సీపురం

- పురాతన ఆలయాలు ప్రసిద్ధ పీఠాలు
- జాతీయ, అంతర్జాతీయ ప్రముఖుల రాక


రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠం


రాయలచెరువు కట్టపై ఉన్న పురాతన ఆంజనేయస్వామి ఆలయం


బ్రహ్మర్షి ఆశ్రమంలోని లక్ష్మీ నరసింహస్వామి, జైన ఆలయాలు

రామచంద్రాపురం: మండలంలో ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రశస్తి పొందుతోంది. ఇక్కడ వెలసిన పలు ఆలయాలు భక్తులకు ఆధ్యాత్మికతను పంచుతున్నాయి. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు ఆలయాలను సందర్శిస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి- పచ్చికాపల్లం ప్రధాన రహదారి రాయలచెరువుకట్ట కింద త్రేతాయుగం నాటి స్వయంభు యోగాంజనేయ స్వామి విగ్రహం ఉంది. ఇది మహిమాన్విత క్షేత్రంగా వెలుగుతోంది. రాయలచెరువుకట్ట పైభాగంలో భూవారాహి దేవి, ప్రత్యంగిరా దేవితో పాటు మరకతశక్తి కాళీ అమ్మవారు వెలసిన శ్రీశక్తి పీఠం ఉంది. మరో ఐదు కిలోమీటర్ల దూరంలోని మిట్టకండ్రిగ వద్ద ప్రాణయోగా ఆశ్రమం, రామాపురం వద్ద శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమం, పారకాల్వలోని శ్రీ నవశక్తి పీఠాలు ఆధ్యాత్మికతతో శోభిల్లుతున్నాయి.

రాయలచెరువుకట్ట కింద ఉన్న స్వయంభు యోగాంజనేయ స్వామి గురించి ఒక కథనం ప్రాచుర్యంలో ఉంది. రామ, రావణాసుర యుద్ధ సమయంలో ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రం ప్రయోగించడంతో లక్ష్మణుడు మూర్ఛ చెందాడు. ఆ సమయంలో హిమాలయాల నుంచి సంజీవనిని తెచ్చి లక్ష్మణుడిని బతికించుకునేందుకు ఆంజనేయుడు బయలు దేరాడు. అక్కడున్న దివ్య ఔషధాలలో సంజీవనిని గుర్తించలేక కొండనే తీసుకువచ్చాడు. ఈ క్రమంలో ఇక్కడ పర్వతంపై కాలు మోపడంతో ఈ ప్రాంతం మహిమాన్వితమైందని ప్రచారం ఉంది. స్వయంభు ఆంజనేయస్వామి ఆలయం వెనుక ఉన్న కొండపై ఉన్న గుండుపై పాద ముద్రలు ఉన్నాయి. శతాబ్దాలుగా ఆలయానికి ఎదురుగా ఉన్న పుష్కరిణి నాలుగు అడుగుల లోతు ఉన్నప్పటికీ ఎప్పుడూ నీటితో కళకళలాడుతూ ఉంటుంది. పుష్కరిణి పైభాగం నుంచి నీరు ఉబికి వస్తూ ఉంటుంది. ఆలయంలోని స్వామి వారిని 21 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సేవిస్తే శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఇదే ఆలయంలో వినాయక స్వామి, లక్ష్మీదేవి, లక్ష్మీనారాయణ స్వామి, జలకంఠేశ్వర స్వామి, భవానీ అమ్మవారు, దక్షిణమూర్తి, బాల సుబ్రమణ్య స్వామితో పాటు నూతనంగా కోటి లింగేశ్వర స్వామిని ఏర్పాటుచేశారు. భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే శ్రీ భవానీ, జలకంఠేశ్వర స్వామి ఆలయంలో మూడుకాలాల్లో అభిషేకాలు జరుగుతాయి.

ప్రాణయోగా ఆశ్రమం

మిట్టకండ్రిగ వద్ద 20 ఏళ్ల క్రితం ప్రాణయోగా ఆశ్రమాన్ని నెలకొల్పారు. ఇక్కడ సంపూర్ణ ఆరోగ్యం కోసం పలు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి దేశ విదేశాల నుంచి పలువురు వస్తుంటారు. అదేవిధంగా తిరుపతి నుంచి 6 కిలోమీటర్ల దూరంలోని రామాపురం వద్ద శ్రీ సిద్దేశ్వర పీఠాన్ని బ్రహ్మర్షి గురువానంద గురూజీ 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు. ఈయన తరచూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తుంటారు. ఇక్కడికి ఉత్తర భారతదేశం నుంచి వేలాది మంది భక్తులు వస్తుంటారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, రవిశంకర్‌ప్రసాద్‌తో పాటు దేశ విదేశాల నుంచి గవర్నర్లు, మంత్రులు తరచూ వస్తుంటారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పాలరాతితో నిర్మించిన లక్ష్మీ నారాయణ, జైన ఆలయాలు మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.



దక్షిణ భారతదేశంలోనే ఏకైక భూ వారాహి క్షేత్రం

యోగుల పర్వత శ్రేణుల్లోని రాయలచెరువుకట్ట శ్రీశక్తి పీఠంలో వెలసిన భూ వారాహి క్షేత్రం అత్యంత మహిమాన్వితమైనదిగా ప్రసిద్ధికెక్కింది. ఈ పీఠాన్ని కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీస్వామి, ఆయన శిష్యురాలు రమ్యానంద భారతి నెలకొల్పారు. ఈ పీఠంలో మరకత శక్తికాళీ దేవి, పాతాళ ప్రత్యంగిరా దేవి ఉన్నారు. ప్రతి నిత్యం సువాసిని పూజలతో పాటు వివిధ హోమాలు నిర్వహిస్తారు. వీటిల్లో పాల్గొనేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.

సకలదేవతా నిలయం శ్రీ నవశక్తి పీఠం

మండలంలోని పారకాల్వ శ్రీ నవశక్తి పీఠం సకలదేవతా నిలయంగా భాసిల్లుతోంది. దేశంలోని పలు ఆలయాలకు వెళ్లలేని వారి కోసం ఇక్కడ 127 మంది దేవతామూర్తులను బాలాజీస్వామి ప్రతిష్టించారు. ప్రధాన దేవతగా రాజరాజేశ్వరి దేవి కాగా, లక్ష్మీ నరసింహస్వామి, పశుపతినాథ్, వేణుగోపాలస్వామి, అన్ని నవగ్రహ దేవతలు, దేశంలో ఎక్కడా లేని బ్రహ్మ, యముడు ధ్వజ స్తంభంపై 27 నక్షత్ర దేవతలు, అష్టలక్ష్మీ దేవతలను ప్రతిష్టించడంతో రాష్ట్రంలోని నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. 20 ఏళ్ల క్రితం వరకు ఆర్సీపురం మండలానికి ఎటువంటి గుర్తింపు లేదు. ప్రస్తుతం దేశవిదేశాల నుంచి ఆర్సీపురం సందర్శన కోసం వస్తుండటంతో ఎనలేని ఖ్యాతి గడుస్తోంది.


శ్రీ నవశక్తి పీఠంలో 27 నక్షత్ర దేవతలతో ఉన్న ధ్వజస్తంభం, బ్రహ్మర్షి ఆశ్రమంలోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం, శ్రీ నవశక్తి పీఠంలో కొలువైన యమధర్మరాజు, సరస్వతీ సమేత బ్రహ్మ దేవుడు, శ్రీ రాజరాజేశ్వరీ దేవి

ఇది బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం


మాట్లాడుతున్న డెప్యూటీ సీఎం నారాయణస్వామి


నృత్యం చేస్తున్న చిన్నారి


తిరుపతి అర్బన్: 'రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం కొనసాగుతోంది. అందరికీ మంచి జరగాలనే తపన, తాపాత్రయం కనబడుతోంది' అని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, డెప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు, వెన్నెల కంటి రాఘవయ్య, కొమరం భీమ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డెప్యూటీ సీఎం మాట్లాడుతూ పేదిరిక నిర్మూలనకు విద్య ఒక్కటే మార్గంగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యలో విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ఆదివాసీలు తమ బిడ్డలను గొప్పగొప్ప చదువులు చదివించాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ఆదివాసీలు విద్యకు దూరమై అభివృద్ధిలో వెనుకబడుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను పాఠశాలలకు పంపించాలని కోరారు. కార్యక్రమం డీఆర్వో కోదండరామిరెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి సూర్యనారాయణ, ప్రొఫెసర్ జువాది ఆదినారాయణ, సరస్వతమ్మ, హరినాథ్, చంద్రశేఖర్, చిరంజీవి, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమనకు ఘన సన్మానం


ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని సత్కరిస్తున్న చిల్లీస్ అంజి, ఎస్‌కే.బాబు

తిరుపతి కల్చరల్: టీటీడీ ఛైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని బుధవారం చిల్లీస్ రెస్టారెంట్ అధినేత అంజి ఘనంగా సత్కరించారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భూమన టీటీడీ ఛైర్మన్‌గా నియమితులు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదువులు పొంది తద్వారా సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు, చేజర్ల మురళి, రాజా పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్ భూమనకు అభినందనలు


భూమనను సత్కరిస్తున్న విశ్వహిందూ పరిషత్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు రాఘవులు

తిరుపతి మంగళం: టీటీడీ ఛైర్మన్‌గా నియమితులైన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు వై.రాఘవులు అభినందించారు. ఆయన బుధవారం పద్మావతిపురంలోని భూమన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు శరవేగంగా ఏర్పాట్లు


ఆలయ మహద్వార గోపురానికి తెల్లరంగు వేస్తున్న కార్మికులు, వైభవోత్సవ మండపం వద్ద ఫెన్సింగ్ వేస్తున్న కార్మికులు

తిరుమల: సెప్టెంబర్‌లో జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుమలలో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇంజినీరింగ్ పనులతోపాటు శ్రీవారి ఆలయానికి రంగులు వేయడం తదితర పనులు జరుగుతున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలు 10 రోజులు ముందుగానే ఏర్పాట్లు అన్ని ముగించేందుకు ఇంజినీర్లు రంగం సిద్ధం చేస్తున్నారు.

మద్యం సేవించి ఎస్వీయూ ఉద్యోగుల హల్‌చల్


మద్యం మత్తులో పోలీసులతో వాదిస్తున్న ఎస్వీయూ ఉద్యోగులు

తిరుపతి సిటీ: ఎస్వీయూలో కొంతమంది ఉద్యోగులు మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ఇంటలిజెన్స్ విభాగం ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో కొంతమంది ఉద్యోగులు బుధవారం ఎస్వీయూ స్టేడియంలో పట్టపగలే మద్యం సేవిస్తూ పోలీసులకు చిక్కిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వారిపై కేసు నమోదు చేసి గురువారం కోర్టులో హాజరుపరచనున్నట్టు సమాచారం. వారు టీడీపీ నేతల అనుచరులని, తాము ఏమి చేసినా ఎవరూ ఏమీ చేయలేరు అని ధీమా వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.

భక్తిశ్రద్ధలతో కావళ్ల సమర్పణ


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


కావళ్లు తీసుకెళుతున్న భక్తులు

తిరుపతి డివిజన్‌లో బుధవారం ఆడికృత్తిక మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తనపల్లి గుట్టపై వెలసిన పద్మగిరి దండాయుధపాణి స్వామికి భక్తులు పెద్ద సంఖ్యలో కొండకు చేరుకుని స్వామికి భక్తిశ్రద్ధలతో కావళ్లు సమర్పించారు. చాలామంది కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కొండ కిటకిటలాడింది. మహిళలు దీపాలు వెలిగించారు. ఆలయం వద్ద పలువురు భక్తులకు అన్నదానం చేశారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి


ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాదాల వితరణ


తనపల్లి గుట్టపైకి నడిచి వెలుతున్న భక్తులు


తనపల్లి ఆలయం వద్ద భక్తుల సందడి

స్కిల్ హబ్ విద్యార్థులకు ఓ వరం


సత్యవేడు: యువత విద్యతో పాటు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాన్ని పెంపొందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ హబ్ సెంటర్లు నియోజకవర్గ కేంద్రాల్లోనూ, పార్లమెంట్ నియోజకవర్గంలో స్కిల్ కాలేజీల్లో వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం సత్యవేడు పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. సత్యవేడు పాలిటెక్నిక్ కళాశాల స్కిల్‌హబ్ కేంద్రంలో ఇచ్చే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ర్యాలీని ప్రారంభిస్తున్న వీసీ క్రిష్ణమూర్తి, తుడా సెక్రటరీ లక్ష్మీ

తిరుపతి సిటీ: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ క్రిష్ణమూర్తి పేర్కొన్నారు. వర్సిటీ ఆవరణలో బుధవారం మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని తుడా సెక్రటరీ ఎస్ లక్ష్మీతో కలిసి జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ క్రిష్ణమూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి.. నా దేశం నినాదంతో యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్నామని తెలిపారు. మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు. తుడా సెక్రటరీ ఎస్ లక్ష్మీ మాట్లాడుతూ పర్యావరణాన్ని సంరక్షించడంలో మొక్కలు నాటడం అత్యవసరమన్నారు. అనంతరం విద్యార్థులు 100 మొక్కలకు పైగా నాటారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ చల్లా వెంకటేశ్వర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చెందూలాల్ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరులను స్మరించుకుందాం



అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధిహామీ సిబ్బంది


రామచంద్రాపురం: అమరవీరులను స్మరించుకుందామని ఉపాధిహామీ ఏపీడీ పద్మలత అన్నారు. మండలంలోని నడవలూరు, అనుప్పల్లి గ్రామాల్లో బుధవారం నా భూమి, నా దేశం, నేలతల్లికి నమస్కారం, అమరవీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టిని తీసి దీపారాధన చేసి జెండా వందనం చేశారు. అనంతరం పీఎం నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశాలను చదివి వినిపించారు. అమరవీరులకు స్మరించుకుంటూ మొక్కలు నాటారు. ఏపీఓ హంసవేణి పాల్గొన్నారు.

ఎస్వీయూ ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

తిరుపతి సిటీ: ఎస్వీ యూనివర్సిటీ ఈబ్లాక్‌లో బుధవారం ఏఐఎస్ఎఫ్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బండి చలపతి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్వీయూ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా వేణు, ఉపాధ్యక్షులుగా యువ, యోగేష్, రవి, సురేంద్ర. కార్యదర్శిగా సుందర్ రాజు, సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, రంజిత్, కోశాధికారిగా గిరి రాజు ఎన్నికయారు.






నేడు టిటిడి బోర్డు ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయుచున్న మా కరుణన్నకు హార్థిక శుభాకాంక్షలు.
డా॥ బి.హేమకుమార్ రెడ్డి
సురక్ష హాస్పిటల్, తిరుపతి
డా॥ ఎం.ఎ.హరిబాబు యాదవ్
స్పర్ష్ హాస్పిటల్, తిరుపతి
డా॥ మునిశేఖర్ యాదవ్
వైష్ణవి హాస్పిటల్, తిరుపతి
డా॥ కాపిరెడ్డి రమేష్
కె.ఆర్. హాస్పిటల్, తిరుపతి

క్లుప్తంగా

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పుల్లయ్య, ఉదయగిరి రమేష్

తిరుపతి మంగళం: ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని టీటీడీ చైర్మన్‌గా నియమించడంపై నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లయ్య, వైఎస్సార్ సీపీ గ్రీవెన్‌సెల్ అధ్యక్షుడు ఉదయగిరి రమేష్ థ్యాంక్యూ సీఎం సార్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. మేళ తాళాలు, వాయిద్యాలను వాయిస్తూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చిట్వేలు సింగిల్ విండో చైర్మన్ ప్రదీప్‌కుమార్, పత్తిపాటి మురళీనాయుడు, ఊతుకుంట మోహన్, చాంద్‌బాష పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



పూర్వ విద్యార్థులను అభినందిస్తున్న మాతృశ్రీ పాఠశాల చైర్మన్ కె.సుధాకర్‌నాయుడు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి రైల్వేకాలనీలోని మాతృశ్రీ పాఠశాల పూర్వ విద్యార్థులు వంశీ, చైతన్య ఇటీవల పోస్ట్ మాస్టర్, పోస్ట్ మ్యాన్ ఉద్యోగాలు సాధించారు. వారిని బుధవారం ఆ పాఠశాల చైర్మన్ కె.సుధాకర్‌నాయుడు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందించారు. తమ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం తమ విద్యాసంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు.

స్వ ఆత్మ నిర్భర్ నిధిని సద్వినియోగం చేసుకోండి



రుణ మంజూరు పత్రాలను అందజేస్తున్న కమిషనర్ హరిత వివిధ బ్యాంక్ మేనేజర్లు

తిరుపతి తుడా: తిరుపతి నగరంలోని వీధి విక్రయదారులు ప్రధానమంత్రి స్వ ఆత్మ నిర్భర్ నిధిని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత తెలిపారు. వీధి విక్రయదారులకు బుధవారం పథకంపై మెప్మా అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న కమిషనర్ హరిత మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వ నిర్భర్ నిధి నుంచి రుణాలు ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పథక సంచాలకులు రాధమ్మ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్, సిటీ మిషన్ మేనేజర్ కృష్ణవేణి, ఇండియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, డీసీసీ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి



చెట్లలో పడి ఉన్న శేఖర్ మృతదేహం

తిరుపతి రూరల్: మండలంలోని దుర్గసముద్రం పిల్ల చెరువు వద్ద బుధవారం తిరుపతి కొర్లగుంటకు చెందిన కె.శేఖర్(47) అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. మృతదేహం కుళ్లిపోయి ఉంది. దుర్గంధం వెదజల్లుతుండడంతో స్థానికులు గుర్తించి తిరుపతి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. మద్యానికి బానిసైన తన భర్త శేఖర్ కొన్నాళ్ల క్రితం ఇంట్లో గొడవ పడి తిరుపతి రూరల్ మండలం తనపల్లిలోని తన తల్లి ఇంటికి వెళ్లిపోయినట్లు మృతుని భార్య వాణి పోలీసులకు చెప్పింది. తాను ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నట్టు తెలిపింది. మూడు రోజులుగా ఆయన ఇంటికి రావడం లేదని తెలిసిందన్నారు. తన భర్త మృతిపై అనుమానాలు లేవన్నారు. పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల మార్చురీకి తరలించారు. భార్య వాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తిరుపతి రూరల్ ఎస్‌ఐ పూర్యానాయక్ తెలిపారు.

నేటితో ముగియనున్న నామినేషన్ల స్వీకరణ

రామచంద్రాపురం: మండలంలోని కమ్మకండ్రిగ సర్పంచ్ ఎన్నికకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగియనున్నట్లు ఎంపీడీవో మహ్మద్‌రఫీ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కమ్మకండ్రిగ సర్పంచ్ కాకర్ల లక్ష్మమ్మ గత సంవత్సరం జూన్ 5న అనారోగ్యంతో మృతి చెందారని తెలిపారు. దీంతో అక్కడ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 11న నామినేషన్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. 12, 13వ తేదీల్లో తిరస్కరించబడిన నామినేషన్లపై తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. 14వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రదర్శన, గుర్తుల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. తదుపరి 19వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ఘనంగా ఆడికృత్తిక వేడుకలు



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



అన్నప్రసాదాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

- పట్టువస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: ఊట్లవారిపల్లికి సమీపంలోని ఆనందగిరి కొండపై వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆనవాయితీ ప్రకారం తుమ్మలగుంట ఆలయం నుంచి తెచ్చిన పట్టు వస్త్రాలను స్వామి, అమ్మవార్లకు అందజేశారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి, అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భక్తులకు నిత్యాన్నదానం చేశారు. సుమారు 60 వేల మందికి అన్నప్రసాదాలు వితరణ చేశారు. అలాగే ఆలయ సిబ్బందికి, అర్చకులు, నాయీబ్రాహ్మణులకు ఎమ్మెల్యే పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం సుబ్రమణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి పాలకావడి, పాలాభిషేకం, కల్యాణోత్సవం, ఊంజల సేవ చేపట్టారు. రాత్రి 9 గంటలకు పుష్పపల్లకిపై స్వామిని కొలువుదీర్చి ఊరేగించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలకు కోరా సుబ్రమణ్యంనాయుడు, డి.సుబ్రమణ్యంరెడ్డి, ఆముదపాకుల ఆదికేశవులునాయుడు, సోంపల్లి చంద్రశేఖర్‌నాయుడు కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి, సర్పంచ్ గౌరీశంకర్‌రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నంగా నరేష్‌రెడ్డి, నంగా బాబురెడ్డి, వల్లివేడు విక్రమ్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, మునిరత్నంరెడ్డి, భాస్కర్ నాయుడు, కపిలేశ్వర్‌రెడ్డి, నాగూర్, హరిప్రసాద్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, కళావతి, రమేష్, అన్నాబాబు, రహీం, సురేష్, చంటి, మోహన్, శివప్రసాద్ పాల్గొన్నారు.

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో బుధవారం ఆడికృత్తిక మహోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. తనపల్లి పద్మగిరి కొండపై వెలసిన జ్ఞానదండాయుధపాణి స్వామి ఆలయంలో తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకాలు చేశారు. వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సారె సమర్పించారు. ఊరేగింపుగా వచ్చిన ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించారు. సుమారు 92 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. వినోద్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ సునీత, సుబ్రమణ్యంరెడ్డి, విజయసింహారెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



పాకాల సుబ్రమణ్య స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు, (ఇన్‌సెట్) సుబ్రమణ్యస్వామి కల్యాణోత్సవం

భక్తులకు అన్నదానం

తిరుచానూరు(చంద్రగిరి): ఆడికృత్తిక సందర్భంగా బుధవారం తనపల్లిలోని సుబ్రమణ్య స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు కావడిని తీసుకువచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం చేశారు. ప్రతి ఏటా ఆడికృత్తిక రోజున అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని రామచంద్రారెడ్డి తెలిపారు.

చంద్రగిరిలో..

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి మురళీకృష్ణ ఆలయంలోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. శ్యామలంబ సమేత మల్లికార్జున స్వామి (పుటాలమ్మ) ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

కపిలేశ్వర స్వామి ఆలయంలో..

తిరుపతి కల్చరల్: కపిలేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆడికృత్తిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేపట్టారు. మధ్యాహ్నం అభిషేకం చేశారు. సాయంత్రం తిరువీధి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు.

అనుమలబండపై ఆడికృత్తిక

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని అనుమలబండపై ఆడికృత్తిక ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామికి విశేష పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లకు వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. సర్పంచ్ కుమారి, మాజీ సర్పంచ్ దేవప్రసాద్(బాబీ) పాల్గొన్నారు.







తిరుపతి రూరల్: సారె తీసుకువస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, తిరుచానూరు: భక్తులకు అన్నదానం, తిరుపతి : సుబ్రమణ్యస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేస్తున్న అర్చకులు

తప్పులు లేని ఓటరు జాబితా



వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: తప్పులు లేని ఓటరు జాబితాను అందజేస్తామని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత తెలిపారు. ఆమె బుధవారం తిరుపతి నియోజక ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాను పారదర్శకంగా సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ కేంద్రాలకు 265 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లను నియమించామని చెప్పారు. వారు తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తున్నారని చెప్పారు. అడ్రస్ మార్పు, మరణించారా, మైగ్రేట్ అయ్యారా అని సర్వే నిర్వహించి పక్కా రిపోర్ట్ సిద్ధం చేస్తారని అన్నారు. 18 ఏళ్లు నిండి ఓటు నమోదు చేసుకోని వారి నుంచి ఫార్మ్ 6 తీసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారికి ఏమైనా అనుమానాలు ఉన్నా బూత్ లెవెల్ ఏజెంట్, బూత్ లెవెల్ ఆఫీసర్లను కలిసి నివృత్తి చేసుకోవాలన్నారు. వారి సరైన సమాధానం దొరకని పక్షంలో నేరుగా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే ఎలక్షన్ డోర్ నంబర్లు ప్రతి ఇంటి వద్ద వేయించాలని ఎన్నికల సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అర్బన్ తహసీల్దారు వెంకటరమణ, డీటీ జీవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఇంద్ర ధనస్సు



తిరుపతి నగర శివారులో బుధవారం సాయంత్రం చిరు జల్లులు కురిశాయి. ఎండ కూడా కాయడంతో ఆకాశంలో ఇంద్ర ధనస్సు వెలసింది. స్థానికులు దాన్ని చూసి తమ సెల్ ఫోన్లలో బంధించుకుని మురిసిపోయారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

సుబ్రమణ్యస్వామి ఊరేగింపు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు సమీపంలోని యోగిమల్లవరంలో వెలసిన పరాశరేశ్వర స్వామి ఆలయ అనుబంధ సుబ్రమణ్య స్వామి ఆలయంలో బుధవారం ఆడికృత్తిక మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేశారు. అనంతరం విశేష పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో స్వామివారి ఉత్సవ మూర్తిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు

ప్రజావసరాలకే ఆస్పత్రి స్థలం

చంద్రగిరి(తిరుపతి రూరల్): గతంలో ఆస్పత్రిగా ఎందరికో వైద్యం అందించిన ఆ స్థలాన్ని కాపాడుకునేందుకు ఐదేళ్లుగా గ్రామస్తులు చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలించింది. చంద్రగిరి మండలం ముంగిలిపట్టులో ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థలంపై మాజీ సర్పంచ్ ధనలక్ష్మి బంధువులు కన్నేశారు. పంచాయతీ తీర్మానంతో దాన్ని తన సమీప బంధువుల పేరుతో పట్టా తీసుకున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆస్పత్రి భవనాన్ని కూల్చివేసి అందులో అప్పటి సర్పంచ్ ధనలక్ష్మి బంధువులు పశువుల పాక వేసుకున్నారు. దీనిపై గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. పట్టా రద్దు చేసి అది ఆస్పత్రి స్థలంగా రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. బుధవారం చంద్రగిరి తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో రమేష్‌బాబు, చంద్రగిరి సీఐ రాజశేఖర్, పంచాయతీ అధికారులు కలిసి స్థలాన్ని పంచాయతీకి అప్పగించారు. ఏళ్ల తరబడి తమ పోరాటానికి న్యాయం జరిగిందని గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.